

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 327 ఎడిటర్: కె.యువరాజ్ ఆదివారం 6-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## ఈ నెలలోనే పునర్వ్యవస్థీకరణ!

**- మంత్రి వర్గంలోకి మహేశ్ గౌడ్ - రేసులో స్పీకర్ ప్రసాద్, కోదండరాం, సుదర్శన్‌రెడ్డి - బాలు, రామచంద్రనాయక్‌లో ఒకరికి.. - రేసులో విజయశాంతి, పద్మావతీరెడ్డి - పీసీసీ చీఫ్‌గా పొన్నం లేదా బలరాం? - అసెంబ్లీ సమావేశాల తర్వాత కసరత్తు - మహేశ్ స్థానంలో పొన్నం లేదా బలరాం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (వన్‌నేషన్):** రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ, పునర్వ్యవస్థీకరణ ఈ నెలాఖరు లోపే ఉండనుంది. ఈ నెల నాలుగోవారంలోనే మంత్రి వర్గంలో మూడు ఖాళీలను భర్తీ చేయడంతోపాటు శాఖల్లో మార్పులు-చేర్పులు చేపట్టనున్నట్లు విశ్వసనీ యంగా తెలిసింది. ఈ సారి టీపీసీసీ అధక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలు న్నట్లు సమాచారం. టీపీసీసీ అధ్యక్షుడిగా ఆయన రెండేళ్ల పదవీ కాలం ఈ నెల 15తో ముగియనుంది. ఇదే కారణం కాకున్నా గతం నుంచీ ఆయన్ను మంత్రివర్గం లోకి తీసుకుంటారన్న చర్చ నడుస్తోంది. మహేశ్‌గౌడ్ తర్వాత పీసీసీ అధ్యక్షుడు ఎవరన్న అంశంపైనా అధిష్ఠానం దృష్టి పెట్టనుంది. పీసీసీ అధ్యక్ష పదవికి మంత్రి పొన్నం ప్రభాకర్ పేరు పరిశీలనలో ఉంది. ఒకవేళ లంబాడా వర్గానికి అవకాశం ఇవ్వాలని భావిస్తే మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌కూ అవకాశం దక్కొచ్చు. రెండేళ్ల క్రితం పీసీసీ అధ్యక్షుడి నియామక సమయంలోనూ చివరి వరకూ ఆయన రేసులో ఉన్నారు. మరోవైపు.. మంత్రివర్గంలో స్థానం కోసం పలువురు నేతలు పోటీపడుతున్నారు. శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను మంత్రివర్గం లోకి తీసుకునే అవకాశా లున్నాయన్న చర్చ జరుగుతోంది. వాస్తవానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలోనే మంత్రి పదవి కోసం ఆయన ప్రయత్నించారు. సమీకరణాలు కుదరక పోవడంతో అప్పట్లో స్పీకర్‌గా అవకాశం కల్పించారు. ఈ రేసులో సీనియర్ కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మంత్రి పదవి వస్తుందని ఆయన ఆశించినా...వీలు కాలేదు. అయితే, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి నిజామాబాద్ జిల్లాకు చెందిన వారు కాగా, సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా ఒకే జిల్లాకు చెందిన వారు.




**2 డీఏలు, సరెండర్ లీవ్‌లకు సర్కారు ఓకే - 1 నుంచి డీఏల చెల్లింపునకు సీఎం గ్రీన్‌సిగ్నల్**

**అమరావతి, సెప్టెంబర్ 5 (వన్‌నేషన్):** 12వ పీఆర్సీకి కమిషనర్ నియామకానికి కూటమి సర్కారు సమ్మతించింది. రెండు డీఏల విడుదలకు, సంక్రాంతికి సరెండర్ లీవ్‌లను ఉద్యోగుల ఖాతాల్లో వేసేందుకు అంగీకరించింది. వైసీపీ హయాంలో రద్దు చేసిన పెన్షనర్ల అదనపు క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను పునరుద్ధరించింది. వచ్చే ఏడాది జనవరి నుంచి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని 11 ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమైన చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగులకు అనుకూలంగా మరికొన్ని నిర్ణయాలు కూడా ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయాల వల్ల సంవత్సరానికి ప్రభుత్వానికి అదనంగా రూ.2,880 కోట్లు ఖర్చవుతాయి. ప్రభుత్వ సానుకూల వైఖరి పట్ల ఉద్యోగుల సమస్యలపై ఆందోళన చేసిన రెండు సంఘాలతో సహా మొత్తం 11 సంఘాలూ ముక్తకంఠంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై సమావేశంలో చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారికి సీఎం వివరించారు. రాష్ట్ర ఆదాయ - వ్యయాల లెక్కలను

4లో




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 (వన్‌నేషన్):** అమెరికా, ఇరాన్ దేశాల మధ్య హోర్ముజ్ జలసంధిలో ప్రతీకార దాడులు కొనసాగుతున్నాయి. అమెరికా బలగాలు ఇరాన్‌కు చెందిన మూడు ఆయిల్ ట్యాంకర్లపై దాడులు చేసిన నేపథ్యంలో.. అమెరికాకు చెందిన మూడు నౌకలపై ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ దాడులు చేసింది. అనుమతి లేకుండా హోర్ముజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న మరో మూడు ఆయిల్ ట్యాంకర్లపై కూడా ఐఆర్‌జీసీ దాడులు చేసింది. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ నేవీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఐఆర్‌జీసీ సోషల్ మీడియా పోస్టు ప్రకారం.. 'అనుమతి లేకుండా హోర్ముజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న మూడు ఆయిల్ ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశాం. మరో ప్రాంతంలో పిల్లలను చంపే అమెరికాకు చెందిన మూడు నౌకలను కూడా ధ్వంసం చేశాం. గల్ఫ్‌తో పాటు హోర్ముజ్ జలసంధి సమీపంలో రాకపోకలు సాగించే నౌకలు అమెరికా బలగాలను నమ్మి మోసపోకండి. అనుమతి లేని మార్గాలలో ప్రయాణిస్తే మిమ్మల్ని లక్ష్యంగా చేసుకోవాల్సి వస్తుంది' అని ఐఆర్‌జీసీ హెచ్చరించింది.

### అమెరికా దాడులకు కారణం ఇదే..

అమెరికాకు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్, గైడెడ్-మిస్సైల్ డిస్ట్రాయర్‌లను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ క్షిపణులను ప్రయోగించింది. అమెరికా నౌకలు ఈ దాడుల నుంచి సురక్షితంగా తప్పించుకున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా ప్రతీకార దాడులు చేసింది. ఖర్గ్ ఐలాండ్, జాస్క్ సమీపంలో ఐఆర్‌జీసీకి చెందిన రెండు క్రూడ్ ఆయిల్ ట్యాంకర్లను పూర్తిగా ధ్వంసం చేసింది. వీటితో పాటు ఒమన్ గల్ఫ్‌లో ఖాళీగా ఉన్న మరొక ఆయిల్ ట్యాంకర్ మీద కూడా అమెరికా దాడి చేసింది.

## తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శం

**- రిజర్వేషన్లపై 50శాతం సీలింగ్ ఎత్తేయాలి: కొప్పుల రాజు - తెలంగాణ మాదిరి కులగణనకు బీజేపీ ఎంపీలు కేంద్రాన్ని ఒప్పించాలి: మంత్రి పొన్నం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (వన్‌నేషన్):** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో శాస్త్రీయంగా చేపట్టిన కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 3.55 కోట్ల మంది ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను సమగ్రంగా సేకరించామన్నారు. బీసీలకు న్యాయమైన వాటా దక్కాలంటే శాస్త్రీయ కులగణన అత్యవసరమని, దీనికోసమే ఏఐసీసీ 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను రూపొందించిందని వెల్లడించారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో సీడబ్ల్యూసీ సభ్యుడు కొప్పుల రాజు, మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కులగణన చేసినప్పుడు ఓబీసీ కుల సంఘాలతో మాట్లాడి 134 ఓబీసీ కులాలను గుర్తించి కులగణన జరిపామని చెప్పారు. గతంలో కేంద్ర ప్రభుత్వం సోషియో ఎకానమిక్ సర్వే చేసినప్పుడు 46 లక్షల కులాలు, ఉప కులాలు వచ్చాయని, ఇప్పుడు చేసేది కచ్చితమైన ఓబీసీ జనగణన కాదన్నారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

### ఎల్బీనగర్ నియోజకవర్గంలో 1000 బైకులు, 100 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించిన

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి



**ఎల్బీనగర్; సెప్టెంబర్, 5 (వన్ నేషన్):** గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ పాలనను హర్షిస్తూ ఈ భారీ ర్యాలీ నిర్వహించారు. జక్కిడి శివచరణ్ రెడ్డి గారి నివాసం నుంచి ప్రారంభమైన మహా ర్యాలీ ఎల్బీనగర్ చౌరస్తాలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మన్సూరాబాద్ చౌరస్తా మీదుగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని 18 డివిజన్లలో కొనసాగుతూ ఎల్బీనగర్ చౌరస్తాలోని మహానేత రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ముగించారు. 1000 బైకులు, 100 కార్లతో భారీగాబ సాగిన ఈ ర్యాలీలో యువజన కాంగ్రెస్ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేరింతలు, నినాదాలతో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. 1000 రోజుల ప్రజా పాలనను పురస్కరించుకుని నిర్వహించిన ఈ భారీ ర్యాలీతో ఎల్బీనగర్‌లోని కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ ర్యాలీ విజయవంతం కావడంతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో నిస్తేజంలో ఉన్న కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ కనిపించింది. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. శ్రీ రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ తెలంగాణ ను ఆదర్శ రాష్ట్రంగా నిలిపారన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి దూసుకెళ్తుంటే ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ కనీసం అసెంబ్లీ కి రాకుండా మొద్దు నిద్రలో ఉన్నారని విమర్శించారు. ప్రజాసమస్యలు పట్టని కేసీఆర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ భారీ ర్యాలీ లో వేలాదిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, సహకరించిన ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షులకు, ముఖ్యనాయకులకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

### ప్రమాదవశాత్తు గాయపడిన బీజేపీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన

# బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 5 (వన్ నేషన్):** ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ పెద్దయ్య మరియు వారి కుమారుడు బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీ గురురాజ్ దేశాయ్ గారు పెద్దయ్య గారిని, వారి కుమారుడిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు... బారతీయ జనతా పార్టి ఎల్లప్పుడు కార్యకర్తలకు అండగా వుంటుందని భరోసా ఇచ్చిన గురురాజ్ దేశాయ్. అనంతరం వారికి అర్థిక సహాయం చేసి జాగ్రత్తగా నిధానంగా బైక్ నడపాలని వేగం కన్నా ప్రాణం ముఖ్యమని కుటుంబ సబ్యులకు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిల్ నారాయణ, ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, తిమ్మాపురం టిడిపి నాయకులు గోవిందు, తిమ్మాపురం సత్యన్న, బీజేవైఎం కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మజార లోకేష్, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, నందవరం సీనియర్ నాయకులు కళ్ళేల్ శివ, నందవరం బీజేవైఎం మండల అధ్యక్షులు దండు వీరేష్ మరియు కార్యకర్తలు తిమ్మప్ప, పంపయ్య పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులంటే టార్చర్ కాదు.... టార్చ్ బేరర్లు

### - రావూస్ కళాశాలలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 5 (వన్ నేషన్):** విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమ పౌరులను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని రావూస్ కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ జీఎండీ ఇర్ఫాన్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఈఓ తిరుమలరెడ్డి మాట్లాడుతూ రాధాకృష్ణన్ ఉపాధ్యాయులందరికీ ఆదర్శప్రాయుడని, దేశ తొలి ఉపరాష్ట్రపతిగా, అనంతరం రాష్ట్రపతిగా విశిష్ట సేవలందించారని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఉపాధ్యాయుడు, విద్యార్థికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గురువులకు అత్యున్నత స్థానం ఉందని, గురువును దైవంతో సమానంగా భావించే సంప్రదాయం మన దేశంలో ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి గురువులను గౌరవిస్తూ, వారి మార్గదర్శకత్వంలో విద్యను అభ్యసించాలని సూచించారు. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని అందించడంతో పాటు విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఉపాధ్యాయులులథ విద్యాబోధనతో పాటు గుణపాఠాలు, జీవిత పాఠాలు నేర్పుతూ విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలుస్తారని తెలిపారు. తాము కొవ్వొత్తిలా కరిగిపోతూ విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతిని వెలిగించే వారే ఉపాధ్యాయులని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు కళాశాల అధ్యాపకులను సత్కరించి తమ గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ వీరేష్, సీనియర్ అధ్యాపకులు గోరంట్ల, రాఘవేంద్ర, నరసింహులు, నజీర్, విజయరాజ్, ధనుంజయ, గోవిందు, సురేఖ, రజిత, సాయి అమృత, సంయుక్త, షకీలా బేగం తదితరులు, పాల్గొన్నారు.

# కెరీర్ మార్గాలను పరిచయం చేయడమే గ్యాన్‌ట్రెక్ లక్ష్యం



**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (వన్‌నేషన్):** గ్లోబల్ ట్యాక్స్ రంగంలో విద్యార్థులు మరియు యువ ప్రొఫెషనల్స్‌కు అంతర్జాతీయ కెరీర్ అవకాశాలను అందించడమే లక్ష్యంగా గ్యాన్‌ట్రెక్ అకాడమీ, తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (TTPOA) తో కలిసి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా గ్యాన్‌ట్రెక్ అకాడమీ వ్యవస్థాపకురాలు మరియు మెంటర్ CA, EA శీతల్ రాజ్‌పురోహిత్ మరియు TTPOA అధ్యక్షుడు డా. జయరాం మాట్లాడుతూ, భారతదేశంలోని విద్యార్థులు మరియు ప్రొఫెషనల్స్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కెరీర్ మార్గాలను పరిచయం చేయడమే గ్యాన్‌ట్రెక్ లక్ష్యమని తెలిపారు.

ప్రత్యేకంగా అమెరికా ట్యాక్స్ రంగంలో కెరీర్‌ను నిర్మించాలనుకునే వారికి U.S. Enrolled Agent (EA) credential ఒక ముఖ్యమైన ప్రొఫెషనల్ అవకాశంగా నిలుస్తుందని పేర్కొన్నారు. జూూ ఎతీవసవత్ఖుశ్రీ ద్వారా అమెరికా IRS ముందు పన్ను చెల్లింపుదారులకు ప్రాతినిధ్యం వహించే ప్రొఫెషనల్ గుర్తింపు లభిస్తుందని తెలిపారు. భారతదేశం నుంచే U.S. ట్యాక్స్ రంగంలో గ్లోబల్ కెరీర్‌ను నిర్మించాలనుకునే యువతకు సరైన మార్గదర్శకత్వం, ప్రాక్టికల్ స్కిల్స్ మరియు పరిశ్రమకు అనుగుణమైన శిక్షణ అందించడమే గ్యాన్‌ట్రెక్ అకాడమీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. EA credential సాధించిన వారికి భారతదేశంలో ప్రారంభ స్థాయిలో 5--6 లక్షల వార్షిక వేతన ప్యాకేజీలతో కెరీర్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

12వ తరగతి మరియు అంతకంటే పై విద్యార్హత కలిగిన విద్యార్థులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్ మరియు CA aspirants EA కెరీర్ మార్గాన్ని ఎంచుకోవచ్చని తెలిపారు. EA పరీక్షలు మూడు పేపర్లుగా ఉండి, 100% MCQ ఆధారంగా ఉంటాయని, సగటున ఆరు నెలల్లో EA credential సాధించే దిశగా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సంప్రదించడానికి: ఫోన్: 8520050101, 9441792625, 8096620051

# గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత: శ్రీ గౌరిశెట్టి చంద్రయ్య

### ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు -- ఉపాధ్యాయుల సన్మానం, పెన్షన్ పంపిణీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (వన్‌నేషన్):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవి సేవా కేంద్రం ఆధ్వర్యంలో గురువులను ఘనంగా సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ గౌరిశెట్టి చంద్రయ్య గారు పాల్గొనగా, శ్రీ బొగ్గారపు దయానంద్ గారు, ఎమ్మెల్సీ ప్రత్యేకంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ గౌరిశెట్టి చంద్రయ్య మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, ఉపాధ్యాయులు వారికి జ్ఞానాన్ని అందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని అన్నారు.

శ్రీ బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్సీ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు



నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం సమాజ బాధ్యతగా పేర్కొన్నారు.

కార్యక్రమంలో భాగంగా విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు మరియు సన్మాన పత్రాలను అందజేశారు. అలాగే సేవా కార్యక్రమాల్లో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్‌ను అందజేసి, వారి సంక్షేమానికి వాసవి సేవా కేంద్రం అండగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

వాసవి సేవా కేంద్రం ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు వివరించారు. సమాజంలోని అవసరమైన వర్గాలకు సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాసవి సేవా కేంద్రం నిర్వాహకులు, ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, లబ్ధిదారులు, ప్రముఖులు మరియు పలువురు సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తార్నాక మెయిన్ రోడ్ లో ఘనంగా రాయల్ ఎత్నిక్ జోన్ ప్రారంభోత్సవం



**తార్నాక/వన్ నేషన్ :** తార్నాక మెయిన్ రోడ్ లో క్రిష్ణగిరి ఎంక్లేవ్ లో రాయల్ ఎత్నిక్ జోన్ శు క్రవారంనాడు ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద సూట్స్ , శర్వాణి , జోధ్పురి అండ్ పగడి, షూస్ రెంట్, వేర్, రిటన్ అనే థీమ్ తో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. ఇది తమ నాలుగవ బ్రాంచ్ అని అన్నారు. కావున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9381014883 , 9603959773 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు.

# పీర్జాదిగూడలో బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ..

- ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్



మేడిపల్లి / సెప్టెంబర్ 05 (వన్ నేషన్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత విద్యా రంగాన్ని పూర్తిగా గాలికొది లేసిందని ఆరోపిస్తూమేడ్చల్ నియోజకవర్గం, మేడిపల్లి డివిజన్ పరిధిలోని పీర్జాది గూడలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి నాయకత్వం లో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. విద్యార్థులు, యువత ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ నిధుల విడుదల, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు చేయాల ని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భం గా పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో విద్యారంగం పూర్తిగా కుదేలైందని మండి పడ్డారు. అధికారంలో కి వచ్చిన వంద రోజుల్లోనే విద్యా సమస్యలను పరిష్కరిస్తామని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీలిచ్చి న కాంగ్రెస్ ప్రభుత్వం, పాల న మొదలై ఇన్ని రోజులవు తున్నా వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమె త్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు కాలేజీ ల్లో సర్టిఫికెట్లు అందక, తల్లి దండ్రులు ఆర్థిక భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్య త్తుతో ప్రభుత్వం చెలగాట మాడటం తగదని హెచ్చరిం చారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించక పోతే, రాబోయే రోజుల్లో విద్యార్థి లోకంతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌడె పోచయ్య పాల్గొన్నారు.

అలాగే మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యూబీవీ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, జగన్ రెడ్డి, వీరమళ్ళ జగన్నాధం, శశిధర్ రెడ్డి, అశోక్, సతీష్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ రెడ్డి, సోమేశ్, అక్షిత్, వెంకట్, నారాయణ రెడ్డి, అమర్ పటేల్, తిరుమలేష్, మధు, జమీర్, కిరణ్ గౌడ్, వారికల శ్రీనివాస్, చిరంజీవి, రమేష్, కైసర్, అనిల్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు, ఇతర సీనియర్ నాయకులు మరియు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..



ఉపాధ్యాయులను సన్మా నించిన మాజీ మేయర్ మరియు మాజీ కార్పొరేటర్



మేడిపల్లి/సెప్టెంబర్ 05/వన్ నేషన్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ న్ జయంతిని పురస్కరించు కుని మల్కాజ్‌గిరి మున్సిపా ల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్ జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. “గురు బ్రహ్మ గురు విష్ణు…” అంటూ గురుపూజా వందనాలతో ప్రారంభమైన ఈ వేడుకల్లో మేడిపల్లి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మరియు మాజీ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా కార్యక్రమాన్ని ప్రారంభిం చిన అతిథులు.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం పాఠశాల లోని ప్రైమరీ మరియు హైస్కూల్ ఉపాధ్యాయు లందరికీ పూలబొకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి గురు వుల పట్ల తమ అపారమైన అభిమానాన్ని చాటుకున్నా రు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడు తూ, సమాజ నిర్మాణంలో ఉపా ధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని కొనియాడా రు. విద్యార్థులను భావి భారత రత్నలుగా తీర్చిదిద్ద డంలో గురువులు పడుతు న్న శ్రమ వెలకట్టలేనిదని ప్రశంసించారు.అనంతరం పాఠశాలలో సేవనందిస్తున్న విద్యా వాలంటీర్లకు సంబం ధించిన వేతనాలను హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు సత్యప్రసాద్ సమక్షంలో కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు సత్యప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రధా నోపాధ్యా యులు అంజిరెడ్డి, అలాగే నాయకులు సత్య నారాయణ, మధు, కృష్ణ య్య, నర్సింహులు, శివ రాజు, కళ్యాణ్, కృష్ణ స్వా మి, పాండు తదితరులు పాల్గొని వేడుకలను విజయ వంతం చేశారు.

# పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు..

## -రూ.303.38 లక్షలతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.




ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 5 (వన్ నేషన్): పట్టణంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, స్టోర్మ్ వాటర్ డ్రైనేజీలు, హెచ్ డి పి ఈ డిస్ట్రిబ్యూషన్ పైపలైన్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పలు ప్రాంతాల్లో శనివారం భూమి పూజ చేశారు. 29వ వార్డు మిలిటరీ కాలనీ, అర్బన్ హెల్త్ సెంటర్ సమీపంలో సి సి డ్రైనేజీలు, కల్వర్టులు, డిస్ట్రిబ్యూషన్ పైపలైన్, ఈఎల్ఎస్ఆర్ ట్యాంక్ సమీపంలో కాంపౌండ్ వాల్ పనులు చేపట్టనున్నారు. 30, 31వ వార్డుల ఎమ్మెస్ నగర్, ఎల్లమ్మ బీడు ప్రాంతంలో స్టోర్మ్ వాటర్ డ్రైనేజీ, కల్వర్లు, పైప్‌లైన్ పనులు; 33వ వార్డు సంజీవయ్య నగర్, హనుమాన్ నగర్‌లో సీసీ డ్రైనేజీలు, కల్వర్టుల పనులు చేపట్టనున్నారు.అలాగే 7వ వార్డు హుస్సేనప్ప కొట్టాల, బాబు జగ్జీవన్ రామ్ కాలనీ, మారెమ్మ దేవాలయం ప్రాంతాల్లో సీసీ రోడ్లు, కాంపౌండ్ వాల్ పనులు చేపట్టనున్నారు. 15, 22, 23వ వార్డులలోని గాంధీనగర్, మునెప్ప నగర్, రాధాకృష్ణ కాలనీలలో స్టార్మ్ వాటర్ డ్రైనేజీలు, కల్వర్టులు, హెచ్ డి పి ఈ డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ పనులు చేపట్టనున్నారు. మొత్తం రూ.303.38 లక్షల విలువైన అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారుఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భూమి పూజ చేసిన పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పైప్‌లైన్ పనులు పూర్తయిన అనంతరం ఎమ్మిగనూరు ప్రజలకు 24 గంటల తాగునీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఎమ్మిగనూరును మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి.. మాటల్లో కాదు, పనుల్లో అభివృద్ధిని చూపిస్తూ ముందుకు సాగుతున్నాం అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, సిబ్బంది, టీడీపీ పట్టణ అధ్యక్షులు మహేష్ కమిటీ సభ్యులు కదిరి కోట సాలెం రాజు, వార్డు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రకాంత్ కు ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ పురస్కారం



సికింద్రాబాద్, సెప్టెంబర్, 5 (వన్ నేషన్): ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా, శనివారం రోజు అబిడ్స్ లోని స్టాన్లీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సభలో, బన్సీలాల్ పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న యం.చంద్రకాంత్, ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడి పురస్కారాన్ని, హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య చేతుల మీదుగా అందుకున్నారు.

## ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. బాలరాజు నాయుడు కి

# ప్రతిష్ఠాత్మకమైన “రోబోటిక్ పయనీర్ అవార్డు



హైదరాబాద్, సెప్టెంబర్ 5 (వన్‌నేషన్): రోబోటిక్ ఆర్థోపెడిక్ మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. బాలరాజు నాయుడు కి ప్రతిష్ఠాత్మకమైన “రోబోటిక్ పయనీర్ అవార్డు” లభించింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ ,కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా డా. బాలరాజు నాయుడు అందుకున్నారు. రోబోటిక్ సాంకేతికతను ఆర్థోపెడిక్ వైద్య సేవల్లో విస్తృతంగా ఉపయోగిస్తూ, ముఖ్యంగా రోబోటిక్ మోకాలి మరియు హిప్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలలో ఆధునిక చికిత్సా విధానాలను రోగులకు అందుబాటులోకి తీసుకురావడంలో చేసిన కృషికి ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా డా. బాలరాజు నాయుడు మాట్లాడుతూ,“రోబోటిక్ పయనీర్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచింది. అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీ ద్వారా ఖచ్చితమైన, నాణ్యమైన మరియు అందుబాటులో ఉండే ఆర్థోపెడిక్ వైద్య సేవలను మరింత మంది రోగులకు చేరవేయడమే మా లక్ష్యం” అని తెలిపారు. ఈ పురస్కారం ఓనస్ రోబోటిక్ హాస్పిటల్స్ వైద్య బృందం, సిబ్బంది, తమపై విశ్వాసం ఉంచిన రోగులందరికీ అంకితం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్‌లో టీచర్స్ డే వేడుకలు




హైదరాబాద్, సెప్టెంబర్ 5 (వన్‌నేషన్): కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్‌లో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. పిల్లల కోలాహలం, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ.. గురువుల పట్ల తమకున్న గౌరవం, అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్వర్ణలత మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. టీచర్స్ డే సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆనందాన్ని నింపాయి.

# నాదర్‌గుల్ డివిజన్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**బాలాపూర్, సెప్టెంబర్ 5 (వన్‌నేషన్):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మర్రి శేషాంక్ రెడ్డి ఆధ్వర్యంలో, నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని బాలాపూర్ మండలంలో గల పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్, బాలాపూర్ మండల వైస్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు మేకం రాహుల్ మరియు ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొని గురువులను శాలువాలతో, పూలమాలలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసే ఉపాధ్యాయులు దేశానికి నిజమైన నిర్మాతలని ఈ సందర్భంగా నాయకులు అన్నారు.

# ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో "విద్యార్థి, యువ పోరుబాట"



**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్, సెప్టెంబర్ 05:** విద్యార్థి,యువ పోరుబాట బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను,యువతకు ఇచ్చిన 420 హామీల అమలులో జరిగిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో "విద్యార్థి, యువ పోరుబాట" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని వి.వి నగర్ బస్ స్టాప్ నుంచి దిల్ సుఖ్ నగర్ ప్రధాన రహదారి వరకు నిరుద్యోగ యువకులు,బారాస నాయకులు,మహిళలు, పార్టీ కార్యకర్తలచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు,యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే అమలు చేయాలని,జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని,యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్,సాగర్ రెడ్డి,జిట్టా రాజశేఖర్ రెడ్డి,రమేష్ ముదిరాజ్ సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,శ్రీశైలం యాదవ్,రమణారెడ్డి,శైలజ,విజయ,గండిసన్ని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా

# ప్రొఫెసర్ కోదండరాం సార్ జన్మదిన వేడుకలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 5 (వన్‌నేషన్):** తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ ప్రొఫెసర్ కోదండరాం సార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు ప్రొఫెసర్ కోదండరాం సార్ తో కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు . తెలంగాణ ఉద్యమంలో ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషిని నాయకులు కొనియాడారు.

"తెలంగాణ సాధన కోసం సాగిన ప్రజా ఉద్యమానికి దిశానిర్దేశం చేసి, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం సార్ స్ఫూర్తి దివ్యాంగుల హక్కుల సాధన ఉద్యమానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. దివ్యాంగుల విద్య, ఉపాధి, సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ కోసం మరింత ఐక్యంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ అశోక్ విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ ఉపాధ్యక్షులు జి రేణుక సహాయ కార్యదర్శి డాక్టర్ జి నాగేశ్వర్ సభ్యులు కరుణాకర్ భువనేశ్వర్ శంకర్. రాములు. నరసింహ. స్వామి నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగ విద్యార్థులు మరియు తెలంగాణ జన సమితి నాయకులు పాల్గొన్నారు.

## వేముల లక్ష్మణ్ ఆదేశాలతో బేగంపేట్ స్థలంలో

# తెలంగాణ టూరిజం ప్లాజా ముఖ్య సమావేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 5 మొకిరాల ఉద్రాసీన్ (వన్‌నేషన్):** అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ ఆదేశాలతో (శనివారం) తెలంగాణ టూరిజం ప్లాజా బేగంపేట్ స్థలంలో ముఖ్య సమావేశం జరిగినది హైదరాబాద్ భవిష్యత్ ప్రజాపాలన. అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమైన కొన్ని పదవులు ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి జాతీయ ఉపాధ్యక్షులు వేముల దర్శత్ జాతీయ జనరల్ సెక్రటరీ వరికుప్పల శ్రీనివాస్ జాతీయ ఆర్గనైజర్ సెక్రెటరీ మక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పదవులు ఇవ్వడం జరిగినది

ఈ సమావేశానికి అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ సభ్యులు తెలంగాణ రాష్ట్ర సభ్యులు గ్రేట్ హైదరాబాద్ సభ్యులు 150 మంది మగవారు మహిళా సభ్యులు హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేశారు ఈరోజు పదవులు తీసుకున్న వారి పేర్లు రాయల రమణయ్య తెలంగాణ స్టేట్ కన్వీనర్, గుర్రం కుమారస్వామి తెలంగాణ స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్, వేముల లక్ష్మి తెలంగాణ స్టేట్ మహిళ గౌరవ అధ్యక్షురాలు, పిట్ల వెంకట్ ఆంజనేయులు గ్రేటర్ హైదరాబాద్ యూత్ ప్రెసిడెంట్ దండుగుల అవినాష్ ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రెసిడెంట్ వేముల యమున ఫతేనగర్ మహిళా ఉపాధ్యక్షురాలు, ఉ పుతల శ్రీనివాస్ కూకట్పల్లి నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్, కొత్త సభ్యులను నియమించడం జరిగింది. జాతి అధ్యక్షులు వేముల లక్ష్మణ్ నియమించారు

# వెయ్యి రోజుల పాలనపై టీఆర్ఎస్ నేతల నిరసన ర్యాలీ



**బాలాపూర్ (వన్ నేషన్)** బడంగ్పేట్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి,మాజీ సర్పంచ్ ఎలుచల సుదర్శన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కోటగిరి జంగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలన మీద నిరుద్యోగ యువతీ యువకులతో నాదర్గుల్ బస్ స్టాప్ నుండి ఎంవిఎస్ఆర్ కాలేజ్ వరకు ర్యాలీ చేసి, నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి ఉద్యోగం నోటిఫికేషన్లు, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువకులకు ద్రోహం చేసిందని, అదేవిధంగా ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకులు కేసీఆర్ ని పదేపదే రాజీనామా చేయమని అడగడం సమంజసం కాదని, అదేవిధంగా చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన కేసీఆర్ కు రేవంత్ రెడ్డికి పోలిక ఎక్కడుందని, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కేసిఆర్ ని రాజీనామా చేయమని



కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాలు, చేయడం సమంజసం కాదని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ సర్కిల్, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగులపై వరాలు..

(1వ పేజీ తరువాయి)

ఉద్యోగుల ముందుంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగమని, ప్రభుత్వం వారికి ఎప్పుడూ మద్దతు ఇస్తుందన్నారు. "ఆర్థిక వెసులుబాటు ఉన్నప్పుడల్లా ఉద్యోగుల సమస్యలన్నీ పూర్తిగా పరిష్కరిస్తాం. ఇప్పటికే పెండింగ్ బకాయిలు రూ.30,000 కోట్లు చెల్లించాం. మిగిలిన బకాయిలను కూడా వెసులుబాటు చూసుకుని చెల్లిస్తాం. ఈ విషయంలో ఉద్యోగులను అధైర్యపడొద్దని చెప్పండి" అని సంఘ నాయకులకు సీఎం తెలిపారు. 2014లో విభజన తర్వాత ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశామని గుర్తుచేశారు. "రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా పోరాడింది ఉద్యోగులు. వారిని గౌరవించాలన్న ఉద్దేశంతోనే 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం. ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారానికి యూనియన్ల తరపున పనిచేస్తారు. కానీ, తాను రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఆలోచించాలి. ఇందులో ఉద్యోగులూ భాగమే"నని సీఎం స్పష్టం చేశారు. సమావేశం అనంతరం ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ భూపతి రాజు రవీంద్రరాజు జేఏసీ తరఫున సీఎంకు మెమెంటో ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ఉద్యోగులను సీఎం చంద్రబాబు కోరారు. "ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా గత రెండేళ్ల కాలంలో ఒకటో తేదీనే క్రమం తప్పకుండా జీతాలిస్తున్నాం. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తున్నాం. 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపజేశాం. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల్లో ఇప్పటి వరకు రూ.30,849 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వడ్డీలకు అప్పులు తెచ్చింది.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**